# రంజాన్ సందర్భంగా విజయవాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం పోలీస్ సిబ్బంది, అధికారులకు ఇఫ్తార్

పవిత్ర మాసం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ది.22.06.2017న వేధిక పంక్షన్ హాల్‌లో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులకు పోలీస్ కమీషనర్ గారు ఇఫ్తార్‌ను ఇవ్వడం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు హాజరుకాగా అడ్మిన్ డిసిపి శ్రీ జివిజి అశోక్‌కుమార్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ కాంతి రాణాటాటా ఐపిఎస్, లా & ఆర్డర్-2 డిసిపి శ్రీ జి.పాల్‌రాజు ఐపిఎస్, సిఎస్‌డబ్ల్యూ డిసిపి శ్రీ అమర్‌నాథ్ మరియు ముస్లిం మత పెద్దలు, కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు మరియు ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైనపోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ముందుగా పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా నగరంలో విధులు నిర్వహిస్తున్న ముస్లిం పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబాలకు మరియు ముస్లిం సోదరులకు విజయవాడ నగర పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేసి, ప్రతి ఒక్కరూ శాంతి సామరస్యాలతో, సంఘీ భావంతో ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... రంజాన్ పర్వదినం ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగని, నెల రోజుల పాటు నిష్టతో కఠిన ఉపవాస దీక్షలు చేయడం మంచి పరంపరగా పేర్కొన్నారు. శారీరకంగానే కాకుండా మానసికంగా నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేయడం ద్వారా స్వీయ క్రమశిక్షణతో అలవడుతుందని, దీనితోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తద్వారా సమాజానికి ఒక మంచి సందేశాన్ని అందించినవారవుతారన్నారు.

--- xx ---